నమస్తే తెలంగాణ
హైదరాబాద్, శనివారం 10 ఫిబ్రవరి 2024
SATURDAY, FEBRUARY 10, 2024

తాసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మెడికల్ కళాశాలను తరలించొద్దు

● తాసీల్దార్‌కు బీఆర్‌ఎస్ నాయకుల వినతి

రాజాపేట, ఫిబ్రవరి 9 : యాదాద్రి పుణ్య క్షేత్రానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కళాశాలను కొండగల్‌కు తరలించొద్దని బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం తాసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణీయాదగిరిగౌడ్, జడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు, నాయకులు సట్టు తిరుమలేశ్, సందిల భాస్కర్‌గౌడ్, జశ్వంత్, రాజు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

'యాదాద్రిలోనే మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలి'

తుర్కపల్లి, ఫిబ్రవరి 9 : మెడికల్ కళాశాలను యాదాద్రిభువనగిరి జిల్లాలోనే ఏర్పాటు చేయాలని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, ఎంపీటీసీ గిద్దె కర్ణాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్‌కు మెడికల్ కళాశాలను తరలించుకుపోవాలని చూస్తున్నారన్నారు. వెనుకబడిన యాదాద్రి ప్రాంత విద్యార్థులకు మెడికల్ విద్యను అందించాలనే సంకల్పంతో గత ప్రభుత్వం కళాశాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాంతానికి మంజూరైన మెడికల్ కళాశాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి నుంచి తరలించి ఈ ప్రాంత విద్యార్థులను మోసం చేయాలని చూస్తుందన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ నామసాని సత్యనారాయణ, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్‌నాయక్, ఆచారి పాల్గొన్నారు.

మా మెడికల్ కాలేజ్ మాకే కావాలి

● రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేవైఎం నాయకులు

వినాయక చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 9 : 'మా మెడికల్ కాలేజీ.. మాకే కావాలి' అంటూ భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తాలో విద్యార్థినులతో కలిసి రాస్తారోకో నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జోనల్ ఇన్‌చార్జి పట్నం కపిల్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీ రద్దుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదని తెలిపారు. కాలేజీ తరలిపోకుండా ప్రయత్నించకుంటే ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ రత్నపురం బలరాం, జిల్లా నాయకులు దిండు భాస్కర్, దయ్యాల కుమారస్వామి, బూరుగు మణికంఠ, మునగాల రాజశేఖర్ రెడ్డి, వాసం నర్సింగరావు, కానుకుంట్ల రమేశ్, కిశోర్, కుచ్చుల మహేశ్, ఎరుకల చైతన్య, భువనగిరి సదానందం, పాదరాజు ఉమశంకర్‌రావు, ఉదయగిరి విజయకుమార్, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, వైజయంతి, మల్లిక, పట్నం శ్రీనివాస్, జనగాం నర్సింహాచారి, ఉడుత భాస్కర్, కట్టకమోజు ఉషాకిరణ్, రాళ్ల బండి కృష్ణమాచారి, తుమ్మల నగేశ్, నాగెల్లి శ్రీనివాస్‌రెడ్డి, రత్నపురం శ్రీశైలం, కోళ్ల భిక్షపతి, కొలిచిలిమా మల్లికార్జున్, పట్నం దిలీప్, నామోజు రాజు, సుధాకర్, సంతోశ్, మాధురి, శోభ, సౌమ్య పాల్గొన్నారు.

బీబీనగర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మండలాధ్యక్షుడు శ్రీనివాసులు

చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలి

● బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసులు

బీబీనగర్, ఫిబ్రవరి 9 : కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించే చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలను పరిరక్షించడం పోయి కాంగ్రెస్ పార్టీ కేఆర్‌ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ ప్రతి ఒక్క కార్యకర్త బీఆర్‌ఎస్ సభకు హాజరై నిరసన గళాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ మండల కోఆర్డినేటర్ బొక్కా జైపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు గూదె శ్రీశైలం, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, కొంతం లింగయ్యగౌడ్, కొలను దేవేందర్‌రెడ్డి, గుంటిమీది అశోక్, మన్నె బాల్‌రాజు, బుయ్య కిశోర్‌గౌడ్, జక్కి నగేశ్, వంశీ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సభకు తరలిరావాలి

● ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నర్సింహులు

రాజాపేటలో మాట్లాడుతున్న నర్సింహులు

రాజాపేట, ఫిబ్రవరి 9 : నల్లగొండలో ఈ నెల 13న నిర్వహించే సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు, మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో గజ్జెల రాజు, సిరిపంగ మహేశ్, గౌటె సాయికుమార్, ఇంజ శివకుమార్, ఇంజ ప్రశాంత్, బాలరాజు, కనకయ్య, రాజు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

● జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

వలిగొండ : పహిల్వాన్‌పూర్‌లో పారిశుధ్య పనులపై సమీక్ష నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

వలిగొండ, ఫిబ్రవరి 9 : ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో పనులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్‌పూర్, రెడ్లరేపాకలో శుక్రవారం ఆయన ఆకస్మికంగా పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల పాలక మండలి పదవీ కాలం ముగియడంతో పాలన సౌలభ్యం కోసం ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులను పారదర్శకంగా చేపట్టాలని, మహాలక్ష్మి దరఖాస్తుల్లో తప్పుగా ఉన్న గ్యాస్ నంబర్లను సరిచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పని దినాలను పెంచాలని, తాగునీటి కొరత రాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతారెడ్డి, ప్రత్యేకాధికారులు శిరీష, దివ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కప్రాయపల్లిలో డిప్యూటీ తాసీల్దార్ సఫీయోద్దీన్ పనులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, మాజీ ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

● తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

ఆలేరు రూరల్ : మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామ ప్రత్యేకాధికారి, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి నర్సరీ నిర్వాహకులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కొల్లూరులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా నర్సరీని సందర్శించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం

చేతులెత్తి సమ్మతి తెలుపుతున్న కౌన్సిలర్లు

మోత్కూరు, ఫిబ్రవరి 9 : మోత్కూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీమేఘారెడ్డి(బీఆర్‌ఎస్)పై బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి, భువనగిరి ఆర్డీఓ అమరేందర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 12 మంది కౌన్సిలర్లకు గానూ 10మంది హాజరయ్యారు. వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య(బీఆర్‌ఎస్)తో సహ పురుగుల వెంకన్న, లెంకల సుజాత, వనం స్వామి, దబ్బేటి విజయ, కూరెళ్ల కుమారస్వామి, కాంగ్రెస్‌కు చెందిన కారుపోతుల శిరీష, ఎర్రవెళ్లి మల్లమ్మ, మలిపెద్ది రజిత, గుర్రం కవిత హాజరయ్యారు. చైర్ పర్సన్ సావిత్రీమేఘారెడ్డి, 10వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కల్యాణ్‌చక్రవర్తి గైర్హాజరయ్యారు. చైర్ పర్సన్ సావిత్రిపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని బలపర్చుతూ మొత్తం సభ్యుల్లో 2/3 వంతు 8మంది హాజరుకావాల్సి ఉండగా 10 మంది హాజరై ఆర్డీఓ పెట్టిన ఎన్నికకు చేతులెత్తి సమ్మతి తెలిపారు. దీంతో గత నెల 21న 9మంది కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి, ఎన్నికల కమిషనర్‌కు నివేదికను అందజేయనున్నట్లు ఆర్డీఓ అమరేందర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని ధర్నా

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 : ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఇటీవల మండలంలోని మందోళ్లగూడెంలో భూమి పోతున్నదని మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న రైతు మామిడి నర్సిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యామ్నాయంగా భూమిలు ఇవ్వాలన్నారు. అనంతరం ఆర్డీఓ జగన్నాథ రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, కార్యదర్శి మాటూరి బాలరాజు, బూర్గు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, జెల్లల పెంటయ్య, వెలగ నర్సిరెడ్డి, బోగయ్య, జంగరెడ్డి, లక్ష్మీనర్సు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలి : భిక్షపతి

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 9 : ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకుడు కలుకూరి భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని భీమనపల్లిలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసేందుకు కుట్ర పన్నుతుందని ఆరోపించారు. ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కూలీలతో జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. ఈనెల 16న నిర్వహిస్తున్న సమ్మెలో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మంచాల మధు, బూరుగు భిక్షపతి, గుని మల్లేశ్, సునీత, పుల్లమ్మ, కమలమ్మ, మంజుల, హేమలత పాల్గొన్నారు.

కబ్జా భూమిని కాపాడాలని తాసీల్దార్‌కు వినతి

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలోని ఫలక్‌నామా గుట్ట భూమిని కొందరు కబ్జా చేసి కంచెలు వేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కొత్తగూడెం గ్రామ అధ్యక్షుడు రాచకొండ శ్రీనివాస్ శుక్రవారం తాసీల్దార్ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాచకొండ లింగస్వామి, బాలగోని మల్లేశ్, రాచకొండ పరమేశ్, కోడూరి మల్లేశం, జంగయ్య పాల్గొన్నారు.

ఓటర్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

● భువనగిరి ఆర్డీఓ అమరేందర్

తాసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ అమరేందర్

గుండాల, ఫిబ్రవరి 9 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు కోసం చేసుకున్న దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని భువనగిరి ఆర్డీఓ అమరేందర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తాసీల్దార్ కార్యాయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎంత మంది పట్టభద్రులు దరఖాస్తు చేసుకున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాసీల్దార్ జలకుమారి, నాయబ్ తాసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు వేంకటేశ్వర్లు, నరేశ్, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు.

దాచారంలో మాజీ పాలకవర్గానికి సన్మానం

మోత్కూరు, ఫిబ్రవరి 9 : మండలంలోని దాచారంలో శుక్రవారం మాజీ పాలకవర్గానికి గ్రామస్తులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మాజీ సర్పంచ్ అండెం రజితారాజిరెడ్డి, వార్డు సభ్యులకు శాలువా కప్పి వీడ్కోలు పలికారు.

దంత వైద్య శిబిరం

భువనగిరి సిటీ, ఫిబ్రవరి 9 : పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో సంధ్య డెంటాల్ క్లినిక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం, డాక్టర్ సంధ్యారాణి, విజయ్, శిరీష, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోరుగా యాదాద్రి మేడారం జాతర పనులు

పనులను పరిశీలిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

రాజాపేట, ఫిబ్రవరి 9 : మండలంలోని చల్లూరు యాదాద్రి మేడారం జాతర పనులు జోరుగా కొనసాగుతున్నాయి. సమక్క సారక్క గద్దెల నిర్మాణంతో పాటు వీది దీపాలు, రోడ్లు పనులు చేపట్టారు. ఈ నెల 21న సారలమ్మ గద్దెపైకి, 22న సమక్క గద్దెపైకి రావడం, 23న వనదేవతలకు మొక్కులు, 24న వన ప్రవేశంతో జాతర ముగియనుంది.

ప్రజా సమస్యల పరిష్కారానికి 'భువనగిరి యాప్'

● ఏఎస్‌సీఐ ప్రతినిధి ఓంప్రకాశ్

అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌సీఐ ప్రతినిధి ఓంప్రకాశ్

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 9 : పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి భువనగిరి యాప్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు అడ్మినిస్టేషన్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా సంస్థ ప్రతినిధి ఓం ప్రకాశ్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల మహిళలకు భువనగిరి మున్సిపాలిటీ యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాప్ ద్వారా సెప్టిక్ ట్యాంక్‌లను ఖాళీ చేయించడానికి ప్రత్యేకమైన లింకును అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ప్రజలు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి, ఏఎస్‌సీఐ ప్రతినిధి అవినాశ్, టీఎంసీ శ్యామల, దోసపాటి శ్రీనివాస్, పోతంశెట్టి సువర్ణ పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దాతలు

ఆత్మకూరు(ఎం), ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ప్రతికంఠం వెంకటరామరాజు మాణిక్యమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. వివిధ మండలాల నుంచి 36 జట్లు పాల్గొనగా భువనగి మండలం కూనురు గ్రామం మొదటి బహుమతి, ఆత్మకూరు(ఎం) ద్వితీయ బహుమతి గెలుపొందారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత, మాజీ సర్పంచ్ జన్నాయికొడె నగేశ్, మాజీ ఎంపీపీ హేమలత, మాజీ జడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు, నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు శంతన్ రాజు, మురళీకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యపై విచారణ వేగవంతం చేయాలి

● యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌యాదవ్

డీసీపీ రాజేశ్‌చంద్రకు వినతిపత్రం అందిస్తున్న యాదవ విద్యావంతుల వేదిక నాయకులు

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 9 : విద్యార్థినులు భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యపై విచారణను వేగవంతం చేసి, దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీసీపీ రాజేశ్‌చంద్రకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్ మాట్లాడుతూ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కోడి భవ్యశ్రీ, గాదె వైష్ణవికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం భువనగిరి పట్టణాధ్యక్షుడు శెట్టి బాలయ్యయాదవ్, జిల్లా నాయకులు వేల్పుల యాదమల్లయ్య, వడిచెర్ల కృష్ణయాదవ్, యాదవ సంఘం జిల్లా నాయకులు ఊదర నర్సింహయాదవ్, కడారి మల్లేశ్‌యాదవ్, డేగల అంజయ్య యాదవ్, మాదరబోయిన నరేశ్, రాజు, లింగస్వామి, సాయికుమార్‌యాదవ్, వనగంటి వెంకటేశ్‌యాదవ్, రాసాల వినోద్ యాదవ్, కుమార్‌యాదవ్, మేకల బాలు యాదవ్, శంకర్‌యాదవ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త కిరణ్ బాబు

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడి

● సీనియర్ శాస్త్రవేత్త కిరణ్‌బాబు

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 9 : వరిసాగులో సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో అధిక దిగుబడులు సాధించవచ్చని రాజేంద్రనగర్‌కు చెందిన వరి పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త టి.కిరణ్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని అంతమ్మగూడెం, ధోతిగూడెం, జిబ్లక్‌పల్లి, కనుముకుల, పోచంపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొక్క ఎదగకపోవడం, ఆకులు పసుపు రంగులో మారడం, మోగి పురుగు ఆశించడంతో నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, భువనగిరి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ అనిల్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్ పాల్గొన్నారు.

ఎరువుల వాడకంపై అవగాహన

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెర్లలో జీవ ఎరువుల వాడకంపై శుక్రవారం వ్యవసాయ శాస్త్రవేత్త మమత రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ సరిత పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 9 : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం మోడల్ స్కూల్‌లో శుక్రవారం దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 614 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అలాగే రూ.4.34 లక్షల విలువైన స్కూల్ బ్యాగులు, చెప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు జయంత్‌కుమార్, సౌజన్య, ప్రధానోపాధ్యాయురాలు దీప, దివిస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

పోచంపల్లిలో ఫెర్టిలైజర్ గోడౌన్‌లో తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ

భూదాన్‌పోచంపల్లి, ఫిబ్రవరి 9 : నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ హెచ్చరించారు. శుక్రవారం పోచంపల్లిలోని పలు ఫర్టిలైజర్ షాపుల గోడౌన్లను ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయ అధికారుల సలహా మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. ఆమె వెంట మండల వ్యవసాయ అధికారి ఎజాజ్ అలీఖాన్, ఏఈఓలు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఆలేరు రూరల్, ఫిబ్రవరి 9 : మండలంలోని గుండ్లగూడెంలో బొప్పపురం లక్ష్మి గురువారం మృతి చెందగా మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి శుక్రవారం ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని పల్లెర్ల ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎలిమినేటి మహేందర్‌రెడ్డి అల్పాహారం కోసం రూ.5వేల ఆర్థిక సాయాన్ని శుక్రవారం పాఠశాల హెచ్ఎం స్వామికి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన గుంటోజు అంజయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులను ఎంపీటీసీ పూస బాలమణీనర్సయ్య పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గర్దాసు సురేశ్, నాగు అంజయ్య, పెద్దగోని వెంకటేశ్, నక్క వెంకటేశ్, ప్రభాకర్, భాస్కర్, రమేశ్, మేకల నరేశ్, మధు, సాయి పాల్గొన్నారు.

రేపు వలిగొండలో ఉచిత కంటి వైద్య శిబిరం

వలిగొండ, ఫిబ్రవరి 9 : ఈ నెల 11న మండల కేంద్రంలోని వేంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎఫ్ఎస్‌సీఏ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎఫ్ఎస్‌సీఏ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వైద్య శిబిరం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఆనంద్ ఐ ఇనిస్టిట్యూట్ సహకారంతో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, తెల్లరేషన్ కార్డు గల వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు కంటి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఏ అధ్యక్షుడు కొండూరి బాలరాజు, ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్, అయిటిపాముల ప్రభాకర్, భాస్కర్, వెంకన్న, సత్యనారాయణరెడ్డి, రమేశ్, మురళి పాల్గొన్నారు.

ఈ 20న నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

రామన్నపేట, ఫిబ్రవరి 9 : ఈ నెల 20 నుంచి నిర్వహించే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి అశ్వినికుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని మునిపంపుల ఆరోగ్య కేంద్రంలో సన్నాహక సమావేశం నిర్వహించి మాట్లాడారు. 1 నుంచి 19 ఏండ్ల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను మింగించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ చంద్రకళ, ఈఓ గోపాల్, సిబ్బంది అండమ్మ, వాణిశ్రీ, మల్లేశ్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి కలెక్టర్‌కు ఆహ్వానం

భువనగిరి కలెక్టరేట్, ఫిబ్రవరి 9 : ఈనెల 15న సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొనాలని గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతు కె జెండగేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈసందర్భంగా గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ సంత్ సేవాలాల్‌మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ చందూలాల్, ముఖ్య ప్రణాళికా అధికారి భూక్యా మాన్యానాయక్, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు.